# మెదక్ నియోజకవర్గ నిరుద్యోగుల కోసం 17న మెగా జాబ్ మేళా నిర్వహించనున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



మెదక్ ఆగస్టు 11 (వాయిస్ టుడే ): ఆగస్టు 17వ తారీఖున ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్లో 70 కంపెనీలతో 4000 ఉద్యోగాల కల్పన ఉద్దేశంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ మాట్లాడుతూ తాను పుట్టిన గడ్డ మెతుకుసీమ రుణం తీర్చుకొనేందుకు మెదక్ నియోజకవర్గంలో 4000 మంది నిరుద్యోగ యువతీయువకులకు 70 కంపెనీలతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, డీఆర్డీఓ, జిల్లా ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజి అధికారుల తో మాట్లాడి వారి సహకారం తీసుకున్నట్లు, మీడియా కూడా సహకరించాలని ఎమ్మెల్సీ కోరారు. ఈ సంధర్భంగా మీడియాతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2017 సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల వలన తెలంగాణ దేశంలోని ముందుందని ఎమ్మెల్సీ అన్నారు. తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగం, పట్టణాలు గ్రామాల్లో పారిశుధ్యం వంటి విషయాల్లో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని వివిధ అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇస్తున్న ర్యాంకులే అభివృద్ధికి సూచికలని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. గతంలో వర్షాకాలం వస్తుందంటే అతిసార, అంటువ్యాధులతో ప్రజలు ఆస్పత్రుల్లో అడ్మిట్ అయ్యేవారని కానీ సీఎం గారు తీసుకున్న పల్లె ప్రగతి లాంటి కార్యక్రమాలు మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తగులు అందించడంతో ప్రజలు రోగాలకు దూరంగా ఉన్నారని ఎమ్మెల్సీ తెలిపారు. పాలించే ప్రభువు యొక్క మనసు శుద్ధిగా ఉంటే ప్రకృతి సహకరిస్తుందని దానికి సాక్ష్యమే గత 15 సంలుగా వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయని ఎమ్మెల్సీ తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడడం, ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం వలన పంట ఉత్పత్తి పెరిగి రైతులు లాభపడ్డారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో దాన్యం సేకరణ లెక్క తీస్తే కూచనపల్లి లాంటి ఒక గ్రామంలో ఐదు కోట్ల రూపాయల ధాన్యం సేకరించడం వ్యవసాయం లాభంగా మారిందడానికి నిదర్శనమని ఎమ్మెల్సీ కొనియాడారు. ఈ విధంగా సగటున ఒక్కొక్క గ్రామంలో మూడు కోట్ల వరకు ధాన్యాన్ని సేకరించారని, మెదక్ నియోజకవర్గంలో మొత్తం 250 కోట్ల రూపాయల ధాన్యం సేకరణ జరిగిందని ఎమ్మెల్సీ విలేకరులకు తెలిపారు. వైద్య విద్య రంగాల్లో కూడా కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల గురించి మనందరికీ తెలుసు అని, జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం దగ్గర నుంచి ప్రతి నియోజకవర్గ కేంద్రంలో దయాలసిస్ సెంటర్ల ఏర్పాటు గురించి ఎమ్మెల్సీ తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత కూడా కేసీఆర్ దినని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. పాఠశాలలు జూనియర్ డిగ్రీ కళాశాలలు కొత్తవి ఏర్పాటు చేయడం పాత వాటిని ఆపరేట్ చేసి పేద బడుగు విద్యార్థుల విద్యకు మహోపకారం చేశారని ఎమ్మెల్సీ తెలిపారు. 2004 నుంచి 14 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాలకు 24 వేల ఉద్యోగాలు ఇస్తే అందులో తెలంగాణ 10 జిల్లాలకు 6000 ఉద్యోగాలు కూడా రాలేదని ఎమ్మెల్సీ దుయ్యబట్టారు. కానీ కెసిఆర్ గారు అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సంస్థల ద్వారా లక్ష32,000 ఉద్యోగాలను ఇచ్చారని మరో 80 వేల ఉద్యోగాల నియామకానికి ప్రాసెస్ జరుగుతున్నదని తెలిపారు. ఉద్యోగాల్లో స్థానికత కోసం ఎన్నో ధర్నాలు ఉద్యమాలు చేశామని కానీ కెసిఆర్ గారు రాష్ట్రపతి ఉత్తరం సవరించి జోన్లు, మల్టీజన్లోని ఉద్యోగాల్లో 95% ఉద్యోగాలను స్థానికులకే వచ్చేలా నిబంధనలను సవరించాలని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలో 100% సీట్లను స్థానికులకే వచ్చేలా నిబంధనలు మార్చిన విషయం మనకు తెలుసని ఎమ్మెల్సీ అన్నారు. ప్రైవేటు కంపెనీలు ఐటీ కంపెనీలు లో కూడా ఇది లక్షల ఉద్యోగాల కల్పన చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వాలేనని ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గారితో పాటు ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎంపీటీసీలు సర్పంచులు, పిఎసి సి ఎస్ చైర్మన్లు మెదక్ జిల్లా ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జిల్లా ప్రజా పరిషత్

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 11(వాయిస్ టుడే): ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జిల్లా ప్రజా పరిషత్ సమావేశం పనిచేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం రామగుండంలోని ఎన్టిపిసి మిలీనియం హాల్ లో నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ శాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖకు సంబంధించి నివేదికలను అధికారులు చదివి వినిపించారు. వ్యవసాయ శాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంబంధించి ప్రభుత్వం పని తీరు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఓదెల జడ్పిటిసి సభ్యులు ఘంటా రాములు మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపరిహారం ఎకరానికి 25 వేలు అందించాలని, మానేరు పరివాహక ప్రాంతాల్లో వరదలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో సెకండ్ గ్రేడ్ ఏఎన్ఎం లకు పర్మినెంట్ చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, గతంలో జడ్పీ సమావేశాలలో త్రాగునీటి, విద్యుత్ సమస్యలతో సాగేవని, నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, సమస్యను తెలంగాణ ప్రభుత్వం శాశ్వతంగా పరిష్కరించిందని మంత్రి అన్నారు. మిషన్ కాకతీయ క్రింద చెరువుల పూడిక తీత వల్ల సాగు విస్తీర్ణం, భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు. ప్రతి మండల కేంద్రానికి రెండు, మూడు డబుల్ రోడ్లు ఉన్నాయని, గ్రామంలో పూర్తిస్థాయిలో అంతర్గత సిసి రోడ్లు వేశామని, ప్రగతి కార్యక్రమాలు, గ్రామంలో మౌళిక వసతుల కల్పన, పారిశుధ్యం, పచ్చదనం పెంపొందించామని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఉన్న అనేక సమస్యలను పరిష్కరిస్తూ వారి అభివృద్ధి సంక్షేమ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు నియంత్రణ మన చేతిలో ఉండదని, దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల చొప్పున నష్టపరిహారం అందించిన ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని, ఇటీవల కురిసిన వర్షాలకు సైతం ప్రభుత్వానికి నివేదిక పంపామని సానుకూలంగా స్పందించి పరిహారం అందజేయడం జరుగుతుందని అన్నారు. సభ్యులు రాములు తెలిపిన విధంగా సెకండ్ గ్రేడ్ ఏఎన్ఎం ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, రాష్ట్రంలో ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని, 134 రకాల వైద్య పరీక్షలను డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా నిర్వహిస్తున్నామని, ప్రతి జిల్లా కేంద్రంలో డయాగ్నస్టిక్ హబ్ ఏర్పాటు చేశామని, దీనిపై ప్రజాప్రతినిధులు విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి అన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజా పరిషత్ సభ్యులుగా ప్రజాసంకల్పం, ప్రజల సమస్యలను చర్చిస్తూ అనేక సమస్యలకు జిల్లా ప్రజా పరిషత్ సమావేశాలు పరిష్కారం చూపామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం దిశగా సహకరించిన సభ్యులకు, అధికారులకు జడ్పీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రజా సంక్షేమంలో భాగంగా దళిత బంధు, రైతుబంధు, బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయం, మైనార్టీ సంక్షేమం గృహ లక్ష్మీ పథకాలు అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ పెద్దపెల్లి జిల్లా సర్వసభ్య సమావేశం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జెడ్పిటిసిలు, వివిధ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమం కోసం పని చేసే ప్రభుత్వం

### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ ఆగష్టు 11(వాయిస్ టుడే )పేదల సంక్షేమం కోసం పని చేసే ప్రభుత్వం మాదని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్ నియోజవర్గం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మంత్రి గంగుల కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం రాకముందు, రాష్ట్రం వచ్చిన తర్వాత ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. తెలంగాణ రాకముందు కరీంనగర్ ఎలా ఉందో, వచ్చిన తర్వాత ఎలా ఉందో ఆలోచించుకోవాలన్నారు. నిరుపేదలకు, వెనుకబడిన వారికి సేవ చేసుకునే గొప్ప అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచంలోనే కళ్యాణలక్ష్మి ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. స్వయం పాలనలో సమస్యలన్నింటిని పరిష్కరించామని తెలిపారు. కేసీఆర్ పాలనలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉన్నాయని తెలిపారు. అనంతరం 125 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 1కోటి 25 లక్షల 14వేల 500 రూపాయల విలువ గల చెక్కులను, లబ్ధిదారునికి చీరను పడిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్ రావు, ఆర్డీవో మహేశ్వర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు, చల్ల హరిశంకర్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ నమీ, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టరేట్ ఎదుట మానవహారం

### ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### -ఏఐటీయూసీ రాష్ట్ర కా ర్యదర్శి టేకుమల్ల సమ్మయ్య

కరీంనగర్ ఆగష్టు 11(వాయిస్ టుడే )రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, సమస్యలను వెంటనే పరిష్కరించి, వారిని ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య డిమాండ్ చేశారు. సెకండ్ ఏఎన్ఎంల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట మానవహారం నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ..సెకండ్ ఏఎన్ఎంలు 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న పీఆర్సీ బకాయిలను చెల్లించాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు పిలుపునిస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే సెకండ్ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, సెకండ్ ఏఎన్ఎం యూనియన్ నాయకులు స్రవంతి, కవిత, కనుక లక్ష్మి, సరస్వతి, సంపూర్ణ, శ్రీవాణి, స్వాతి, అనిత, ఉమారాణి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం

### కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆదేపు రవీందర్

### బిజెపి సీనియర్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటుందని హామీ



గంభీరావుపేట ఆగస్టు 11 (వాయిస్ టుడే ప్రతినిధి): మూడు రోజుల క్రితం భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్త చిటుకుల లక్ష్మణ్ మరణించిన వార్త తెలుసుకొని కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్ లక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. లక్ష్మణ్ భారతీయ జనతా పార్టీకి ఎనలేని సేవలు చేశారని ఈ సందర్భంగా ఆయనగుర్తు చేశారు . లక్ష్మణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి పార్టీ పక్షాన అన్ని విధాలుగా ఆదుకునే విధంగా జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది . ఆయన వెంట మండల అధ్యక్షులు గంట అశోక్ , జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ , సీనియర్ నాయకులు పత్తి స్వామి రాజ్ , లక్ష్మీపురం రాజు గౌడ్, ఓబీసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కుషిగుంపుల రవి గౌడ్, సర్వోత్తమ్, వార్డు సభ్యులు రాజిరెడ్డి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఈ హరిబాబు సీఐ వెంకటేశ్వర్లు



ఆర్మూర్ (వాయిస్ టుడే) ఆగస్టు 11: ఆర్మూర్ డివిజన్ పరిధిలోని భీంగల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఈ హరిబాబు సీఐ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో నిర్మల్, అదిలాబాద్ ,ప్రస్తుతం ఆర్మూర్ డివిజన్ భీంగల్ లో విధులు చేరినట్టు ఎస్సై హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా , తప్పకుండా పాటిస్తూ ఫ్రెండ్లీ పోలీసుగా ఉండి ప్రజలకు శాంతి భద్రతలుఅందించడంలో తన వంతుగా బాధ్యతగా విధులు నిర్వహిస్తానని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## ముధోల్లో ఆయుష్ కేంద్రము ఏర్పాటు చేయండి



నిర్మల్ జిల్లా. ఆగస్ట్. 11(వాయిస్ టుడే): ముధోల్ తాలూకా కేంద్రములోఆయుష్ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని ముధోల్ సర్పంచ్ వెంకటాపుర్ రాజేందర్ ఆయుష్ డైరెక్టర్ హరిచందన కు వినతిపత్రం అందజేశారు. ముధోల్ చుట్టుపక్కల మండలములని కలుపుకొని సుమారు యాభై వేల జనాభా ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అల్లోపతికి బదులుగా సహజవైద్యం ఆయుర్వేద , యోగ, నేచురోపతి, యునాని, సిద్ధ హెూమియోపతి (ఆయుష్ )ల ద్వారా చికిత్స చేసే ఉద్దేశ్యంతో మన ముధోల్లో ఆయుష్ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఇక్కడి పేద ప్రజలకి అతి పురాతన విధానాలని పరిచయం చేయడం జరుగుతుందని అన్నారు. ఆయుష్ గ్రామం దిశగా అడుగులు వేయుటకు సహాయపడుతుందని తెలిపారు.

## జగిత్యాలలో గంజాయి విక్రేత అరెస్ట్

### రెండున్నర కిలోల గంజాయి స్వాదీనం

### వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి



జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగస్టు 11,23)వాయిస్ టుడే:జగిత్యాలలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని జగిత్యాల పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారని జగిత్యాల డీఎస్పీ వెంకట స్వామి తెలిపారు.శుక్రవారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో టౌన్ సీఐ నటేష్ గౌడ్ తో కలిసి డిఎస్పీ వెంకట స్వామి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణంలో గంజాయి విక్రాయిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు సోదాలు చేసినట్లు వివరించారు. సోదాల్లో జగిత్యాల పట్టణంలోని జెండా మహెల ప్రాంతానికి చెందిన ఎస్ కే ముఖత్ అనే యువకుడి వద్ద రెండున్నర కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు.అతడి వద్దనుంచి రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ముఖత్ ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ వెంకట స్వామి తెలిపారు. సీఐ నటేష్ గౌడ్, ఎస్సై రహీమ్, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## ఐఐసీటీ కమ్యూనిటీ యందు ఓటర్ నమోదు కార్యక్రమం

### పాల్గొన్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



బోడుప్పల్, ఆగస్టు 11 (వాయిస్ టుడే) : ఈ రోజు 5వ డివిజన్ ఐఐసీటీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించినటువంటి కొత్త ఓటరు నమోదు కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొని డివిజన్ వాసులకు నూతన ఓటర్ల నమోదు మరియు ఓటర్ కార్డు లోని తప్పులను సరి వున్నచో నమోదు చేయించడం జరిగింది.తదనంతరం కార్పొరేటర్ పద్మా రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఐఐసీటీ కమ్యూనిటీ హాల్ లో ఉంటుంది కావున డివిజన్ వాసులు వచ్చి ఈ నూతన ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో బోడుప్పల్ మున్సిపల్ జాన్ పాల్ ,పన్నాల బుచ్చి రెడ్డి ,బి ఆర్ స్ పార్టీ 5వ డివిజన్ అధ్యక్షులు పబ్బు సత్యనారాయణ ,కరుణాకర్ ,రుద్ర దాస్ ,మహేందర్ రెడ్డి ,ముకేశ్ ,శ్యామ్ సుందర్ మరియు డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లగిశెట్టి భూపతిని ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు



గంభీరావుపేట ఆగస్టు 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం తహసీల్దారుగా లగిశెట్టి భూపతి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భం పురస్కరించుకుని తహసిల్దార్ లగిశెట్టి భూపతి ని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ఆధ్యక్షుడు గంట అశోక్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మ కార్తి శ్రీనివాస్ , కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడె రమేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు విగ్నేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## మార్కెట్ కమిటీ పాలకవర్గ సాధారణ సమావేశం



కరీంనగర్ ఆగష్టు 11(వాయిస్ టుడే )స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మెన్ రెడ్డవేణి మధు అధ్యక్షతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. మార్కెట్ యార్డులో పండ్ల మార్కెట్ లో నిర్మించబోయే రెండు నూతన షెడ్ల ప్రారంభోత్సవం గురించి చర్చించారు. మార్కెట్ కమిటీలో ఇతర సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ఉప్పు రాజశేఖర్, డైరెక్టర్లు కర్నాటి చలమయ్య, పబ్బతి రంగారెడ్డి, గుంటి రాజమల్లు, సోమిరెడ్డి లక్ష్మా రెడ్డి, గోలి మల్లయ్య, గంగాధర లస్మయ్య, గుండేటి అనిత, చంద్రపల్కల అంజయ్య, బోనాల జనార్ధన్, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.